క్లుప్తంగా

వైభవంగా శ్రీవారి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పాణ్యం: మండల కేంద్రం పాణ్యం ఎస్సార్బీసీ కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయం నిర్మించి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వేద పండితులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్ఈ చెంగయ్య, డీఎస్ఈ రాజేంద్రప్రసాద్, ఈఈ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ–క్రాప్‌తో రైతులకు అనేక ప్రయోజనాలు



పాణ్యంలో ఈ–క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ రాజశేఖర్

పాణ్యం: ఈ క్రాప్ బుకింగ్‌తో రైతులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని నంద్యాల వ్యవసాయశాఖ ఏడీఏ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన పాణ్యంలో ఈ–క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్‌తో గిట్టుబాటు ధర, పంట బీమాతో పాటు పంటనష్టపోయినప్పుడు పరిహారం అందుతుందన్నారు. డివిజన్ పరిధిలో వివిధ సాంకేతిక కారణాలతో ఈ–క్రాప్‌లో జాప్యం అయిందన్నారు. పాణ్యంలో 6,659 మంది రైతులుండగా 1,112 మందికి సంబంధించిన పంట వివరాలు అప్‌లోడ్ కాలేదన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ జయప్రకాష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



ఈర్లదిన్నెలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

సి.బెళగల్: పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరిచేరవని ఆరోగ్యంగా ఉంటామని జిల్లా మలేరియా యూనిట్ అధికారి డాక్టర్ నూకరాజు ప్రజలకు సూచించారు. ఈర్లదిన్నె గ్రామంలో తరచుగా డెంగీ అనుమానిత కేసులు నమోదవుతుండడటంతో శుక్రవారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈఓఆర్డీ చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామస్తులకు ఆరోగ్య రక్షణ చర్యలు, వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి వడబోసిన నీటినే తాగాలన్నారు. అలాగే గ్రామంలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సర్పంచ్ పెద్దక్కకు సూచించారు. ముడుమాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ చేపట్టిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఈఓఆర్డీ పరిశీలించి ఊరిలో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు.

పాఠశాల విద్యార్థులు బైకులు నడిపితే చర్యలు



రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ పీరయ్య

సి.బెళగల్: పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బైక్‌లను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ ఎస్ఐ పీరయ్య హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ వంశీమోహన్ అధ్యక్షతన 9, 10, ఇంటర్ చదివే విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. అతిథులుగా ఎస్ఐ, ఎంపీడీఓ రాముడు హాజరై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా మైనర్లు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. చాలా మంది లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇక నుంచి నిబంధనలను అతిక్రమించి పాఠశాలకు బైక్‌లను తీసుకువచ్చే విద్యార్థులపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న జగనన్న గోరుముద్దను ఎంపీడీఓ పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ధనుంజయగౌడ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించండి
- గృహ సారథుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



శిక్షణకు హాజరైన గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు

గూడూరు: 'ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందా'మని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ, రూరల్ వారికి విడివిడిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహ సారథులుగా ఎంపిక అయిన వారు సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికీ తిరగాలన్నారు. ప్రభుత్వం వల్ల వారికి కలుగుతున్న లబ్ధిని వివరించాలన్నారు. అలాగే వారి సమస్యలు తెలుసుకుని మండల ఇన్‌చార్జ్‌ల దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ప్రతి 50 గడపలకు ఇద్దరు గృహ సారథులు, ఒక వలంటీర్‌ను నియమించామన్నారు. కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి వారి అనుమతితో 'మా నమ్మకమే నువ్వు జగన్' అనే స్టిక్కర్ అతికించాలని గృహ సారథులకు సూచించారు. అనంతరం గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల విధులు, బాధ్యతల గురించి డిస్‌ప్లే ప్రదర్శించారు. మండల, పట్టణ సచివాలయాల కన్వీనర్లు చనుగొండ్ల మహేశ్వరరెడ్డి, గూడూరు ఎల్.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ రాజమ్మ, మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, మల్లాపురం రాఘవేంద్రారెడ్డి, జగదీశ్వరరెడ్డి, మునుగాల సర్పంచ్ గోపాల్, కె.నాగులాపురం నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు

గూడూరు నుంచి చనుగొండ్ల మీదుగా రహదారి నిర్మాణానికి నాబార్డు నిధులు రూ. 50 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. మార్చిలో భూమి పూజ పనులు చేపడతామని అన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న

కర్నూలు (న్యూటౌన్): సంక్షేమ పాలనకు చిరునామా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. శుక్రవారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్లలో వారికి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గతంలో సిఫార్సులు ఉంటేనే పథకాలు వచ్చేవని, జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు ఇళ్లవద్దకే వస్తాయన్నారు. ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ అందజేయడమే అందుకు ఉదాహరణ అన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజలకు స్థానికంగానే మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మాజీ మండల ఉపాధ్యక్షుడు వాసు, ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, కర్నూలు మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ భాస్కర్‌నాయుడు, పీఆర్ ఏఈ రవిమోహన్‌రెడ్డి, ఈఓఆర్డీ నాగేశ్వర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ రంగస్వామి, ఏపీఓ మహమ్మద్ బాషా, ఏఈఓ మోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి, వీఆర్ఓ వెంకటసుబ్బనాయుడు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రామేశ్వరి, గొర్రెల సంఘం చైర్మన్ గోకారి, వైఎస్సార్‌సీపీ 12వ వార్డు ఇన్‌చార్జ్ పసుల సుధాకర్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

నేడు ఉల్చాలలో గడప గడపకు..

మండలపరిధిలోని ఉల్చాల గ్రామంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి 1గంట వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న కర్నూలు మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ భాస్కర్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

బొల్లవరం ఉప సర్పంచ్ ఎన్నిక



రాఘవేంద్రకు డిక్లరేషన్ ఫారం అందజేస్తున్న దృశ్యం

గడివేముల: బొల్లవరంలో శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్డీ అబ్దుల్‌ఖాలీక్ స్థానిక సచివాయలంలో సర్పంచ్, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. గతంలో ఉన్న ఉప సర్పంచ్ వెంకట లక్ష్మమ్మ రాజీనామా చేయడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నూతన ఉప సర్పంచ్ ఎన్నిక చేపట్టినట్లు ఈఓపీఆర్డీ తెలిపారు. అనంతరం సభ్యులందరూ కలిసి తలారి రాఘవేంద్రను ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖర రెడ్డి, సర్పంచ్ అంజనమ్మ, పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ, నాగేష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందనపై దృష్టి సారించండి

కోడుమూరు రూరల్: గ్రామ సచివాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో వచ్చే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం కోడుమూరు గ్రామ సచివాలయం–3, ముడుమలగుర్తి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, సంక్షేమ పథకాల అమలు తీరు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ సిబ్బంది సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



మాట్లాడుతున్న ఎంఈఓ కోటయ్య

పాణ్యం: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ కోటయ్య ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం పాణ్యం ఎంఆర్‌సీ కార్యాలయంలో హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులభరీతిలో బోధన చేయాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్ కమిటీ ఏర్పాటు చేసి 15రోజులకోసారి సమావేశం నిర్వహించాల న్నారు. ఈ కమిటీలో బాలబాలికలు, ఉపాధ్యాయులు సభ్యులుగా ఉంటారన్నారు. మత్తుదార్థాల వలన కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలకు వందమీటర్ల దూరంలో వైన్‌షాప్, పొగాకు, గుట్కాషాప్‌లు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో హెచ్ఎంలు, సీఆర్‌పీలు రాజశేఖర్,నాగరాజు,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



చనుగొండ్ల హైస్కూల్‌లో స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ సునీలమ్మ

గూడూరు రూరల్: ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ సునీలమ్మ ఉపాధ్యాయులకు సూచించారు. చనుగొండ్ల హైస్కూల్‌లో విద్యార్థుల స్టడీ అవర్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండేళ్లుగా కరోనా వ్యాధి కారణంగా సక్రమంగా క్లాసులు జరగకపోవడంతో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందన్నారు. ఈసారి పాఠశాలలు, క్లాసులు సక్రమంగా జరుగుతుండటంతో మెరుగైన ఫలితాలు రావాలన్నారు. ఇందుకు ప్రతి హైస్కూల్‌లో ఉదయం, సాయంత్రం స్టడీ అవర్ నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఏ ఒక్కరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

గడివేముల: బాగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కస్తూరిబా స్పెషల్ అధికారిణి రుబీనా ఆఫ్రిన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం గడివేములలోని కస్తూరిబా పాఠశాలలో ఎంటర్ ఫైనల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిగత, సృజనాత్మకత నైపుణ్యాలు అవసరమన్నారు. ఇందుకు ప్రభుత్వం కావాల్సిన సదుపాయాలు, సహకారం అందిస్తుందన్నారు.కార్యక్రమంలో ఈ యండీపీ జిల్లా మేనేజర్ గోపాల్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, జయలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

గూడూరు రూరల్: కె.నాగలాపురంలో వెలసిన శ్రీ సుంకులాపరమేశ్వరీదేవి ఆలయ వద్ద అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు కార్యనిర్వహణాధికారి దినేష్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆలయం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందన్నారు. వర్షాకాలంలో ఆలయం ప్రాంగణమంతా బురద మయంగా మారుతుండటంతో భక్తులు ఉండేందుకు, వంటలు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయం ఆవరణంలోని ప్రాంగణమంతా సిమెంటు కాంక్రీట్‌తో ప్లాట్ ఫామ్ ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. రూ. 22 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

గృహ లబ్ధిదారులకు సిమెంట్ బస్తాల పంపిణీ

ఓర్వకల్లు: జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సిమెంట్ పంపిణీ చేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ రామయ్య అన్నా రు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఉగాది పర్వదినం లోపుగా వంద శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన సిమెంటు బస్తాలను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి 1,040 బస్తాలు మంజూరుకాగా, మరో 800 బస్తాలు రావాల్సి ఉందన్నారు. అవసరమైన వారు గోడౌన్ వద్ద తీసుకోవచ్చునని సూచించారు.

రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సి.బెళగల్:రైతులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) మల్లేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని తన కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సభ్యులు, రైతులు, వ్యవసాయ సిబ్బందితో పలు అంశాలపై చర్చించి రైతు భరో సా సంచికలను అందజేశారు. ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అందజేస్తుందన్నారు. అవసరమైన వారు రైతుభరోసా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఏఓ వివరించారు.

వేసవిలో పత్తి పంట వేయొద్దు

కోడుమూరు రూరల్: వేసవిలో ఎట్టి పరిస్థితుల్లో పత్తి పంట సాగు చేయొద్దని మండల వ్యవసాయాధికారి రవిప్రకాష్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని లద్దగిరి రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహా కమిటీ సభ్యులతో సమావేశమై పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై చర్చించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ రబీ కింద పండించిన శనగలను క్వింటం రూ.5,380 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. నీటివసతి గల రైతులు వేసవిలో పత్తి పంట సాగు సిద్ధమవుతున్నారని, దీని వల్ల నష్టం తప్ప లాభం ఉండదని చెప్పారు.

చెంతకే వచ్చిన పెన్షన్ కానుక

కోడుమూరు రూరల్: మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన అహమ్మద్ హుసేన్ దివ్యాంగుడు. రెండు కళ్లు కన్పించవు. దీంతో ప్రభుత్వం ప్రతి నెలా వైఎస్సార్ పింఛన్ కానుక అందజేస్తుందన్నారు. అయితే, ఇటీవల అహమ్మద్ హుసేన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండడంతో తెలంగాణలోని గద్వాల జిల్లా పాలవాయిలో పనిచేసుకుంటున్న పెద్ద కుమారుడు బందెనవాజ్ వద్దకు వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ శివకృష్ణ పాలవాయి వెళ్లి పింఛన్ అందజేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. వలంటీర్ శివకృష్ణను శుక్రవారం పీఎస్ సంజీవరావు, సచివాలయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



సి.బెళగల్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్‌లో శుక్రవారం చింతలముని స్వామి, నల్లారెడ్డి స్వాముల నూతన విగ్రహాలను ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మొదట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షా, ప్రతిష్ఠ హోమ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ పాండురంగన్న దంపతులు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ ములుకుంట్ల ఆంజనేయశర్మ అధ్యక్షతన జరిగిన పూజా కార్యక్రమాల్లో పురోహితులు యలమేని సుదర్శణమాచార్యులు బృంద సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన కుడా చైర్మన్

వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం సి.బెళగల్ గ్రామంలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ పాండురంగన్న, పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు నూతనంగా ప్రతిష్ఠించిన చింతలముని స్వామి, నల్లారెడ్డి స్వాముల విగ్రహాలను దర్శించుకుని పూజలు చేశా రు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో శ్రీరాము లు, శ్రీవాల్మీకి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు

సమస్యలు తెలుసుకుంటూ..పరిష్కారం చూపుతూ



సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- కల్లూరు అర్బన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'కు విశేష స్పందన
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు: ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి మూడున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనను వివరిస్తూనే ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపుతున్నారు. దీంతో కల్లూరు అర్బన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం 35వ వార్డు 91వ సచివాలయం పరిధిలోని మాదిరాజు నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సాపురు మాధురి, వార్డు ఇన్‌చార్జ్ సాపురు వీరయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులందరం మీ గడప గడపకు వస్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమకు తెలియజేయాలన్నారు. అలాగే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలను సకాలంలో అందిస్తున్నారా? లేదా ? అని ఆరా తీశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధిని నేరుగా అందజేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు సాన శ్రీనివాసులు, దండు లక్ష్మీకాంతరెడ్డి, లక్ష్మీరెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతురెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు యాదవ్, నంద్యాల పార్లమెంట్ జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎస్.శివ, నాయకులు బాలచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, గోపీనాథ్, జానకమ్మ పాల్గొన్నారు.

అడిగిన వారందరికీ 'ఉపాధి' పని



పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి

కోడుమూరు రూరల్: అడిగిన వారందరికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తున్నట్లు డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి తెలిపారు. లద్దగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండాపురం నీటి నిల్వ కుంటలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పూడికతీత పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు చేసే చోట కూలీలకు అవసరమైన వసతులను కల్పించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. రోజు వారి వేతనం రూ.250 తగ్గకుండా పనులు కల్పించాలని ఈసీ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఉపాధి పనుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కూలీల సంఖ్య పెంచండి

పాణ్యం: ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఏపీడీ బాలాజీనాయక్ సిబ్బందికి ఆదేశించారు.శుక్రవారం పాణ్యం, సుగాలిమెట్ట గ్రామా ల్లో ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు కనీసం 5వేల మంది కూలీలు పనులకు హాజరు కావాలన్నారు. అలాగే వ్యవసాయ సంబంధ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సుగాలిమెట్ట గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ వెనుక ఉన్న బోధికుంట ఆధునికీకరణకు ప్రణాళికలు తయా రు చేయాలన్నారు. ముందుగా కుంటలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని సూచించారు. అంతకు ముందు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పనులు వివరాలు, ప్రతి రోజు పనులకు వస్తున్న కూలీల వివరాలు, ప్రతిపాదనలు తదితర వాటిపై ఆరా తీశారు. పనుల్లో ఎక్కడ కూడా అలసత్వం వహించరాదన్నారు. కార్యక్రమంలో ఏపీఓలు శేఖర్‌గౌడ్, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

- జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి



శనగలో పంట కోత ప్రయోగం చేస్తున్న దృశ్యం

ఓర్వకల్లు: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను తిరుమల, తిరుపతి దేవస్థానానికి సరఫరా చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన శనగ పంటను ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, ఏఓ సుధాకర్ కలసి ఆమె పరిశీలించారు. గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి సాగు చేసిన పంటలో పంట కోత ప్రయోగం చేశారు. అనంతరం రైతు పద్మావతమ్మ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన ఆకుకూరలు, కూరగాయలను పరిశీలించారు. అలాగే ఎన్‌పీఎం షాపులను తనిఖీ చేసి కషాయాల తయారీ విధానంలో పెట్టుబడి, ఖర్చులను గురించి తెలుసుకున్నారు. తర్వాత లొద్దిపల్లె రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎల్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంట ఉత్పత్తుల వల్ల పర్యావరణం దెబ్బతినకుండా, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చునన్నారు. రైతుల జీవన ప్రమాణాలు పెంచడానికి నేల, నీరు, వంటి సహజ వనరులను ఉపయోగించడంతో మంచి ఫలితాలు సాధించడానికి ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన వరి, కంది, శనగ ఉత్పత్తులను తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ పంట ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ వారు కనీస మద్దతు ధర కంటే పది శాతం అదనంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

గోవులను సంరక్షించుకుందాం

ఓర్వకల్లు:గోవులను సంరక్షించుకుందామనిహిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్. మల్లు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని హుసేనాపురం గ్రామ శివాలయం వద్ద మూడు రోజులుగా ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోపూజ, కుంకుమార్చన చేశారు. తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోవు యొక్క విశిష్టతను గూర్చి ప్రజలకు వివరించారు. గోవులకు సేవ చేస్తే గోవిందుడికి సేవ చేసినట్లని అభిప్రాయపడ్డారు. సృష్టిలో ఏ జంతువుకు లేని విశిష్టత గోమాతకు ఉందన్నారు. కార్యక్రమంలో అర్చకులు జంధ్యాల మనోహర్‌శర్మ, భజన మండలి అధ్యక్షుడు మల్లయ్య, ఉపాధ్యక్షులు హరిప్రసాద్, మద్దిలేటి, పాపారాయుడు, కృష్ణ, వెంకటేశ్వర్లు, భరత్, తిప్పారెడ్డి, తిమ్మయ్య, సుధాకర్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

- పొదుపు మహిళలతో డీఆర్‌డీఏ పీడీ వెంకట సుబ్బయ్య

గూడూరు రూరల్: వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సాయంతో స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీఏ–వైకేపీ పీడీ వెంకటసుబ్బయ్య మహిళలకు సూచించారు. కె.నాగలాపురంలో శుక్రవారం ఉషోదయ, చంద్రోదయ గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో పొదుపు మహిళల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పొదుపు సంఘాలకు అందిస్తున్న పథకాలు, ఆర్థిక సహాయం గురించి వివరించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేస్తోందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కోళ్లు, పొట్టేళ్లు, పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. అలాగే స్వయం ఉపాధి పరిశ్రమలకు ఏర్పాటుకు సహకారం అందిస్తుందన్నారు. దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి రాజమ్మ, ఏపీడీ శ్రీధర్‌రావు, ఏపీఎం చేయూత శ్రీనివాస్, ఏపీఎం సుధాకర్, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.